ప్రజాశక్తి
మంగళవారం 13 ఫిబ్రవరి 2024
5
కర్నూలు

మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు కాటసాని, హఫీజ్ ఖాన్

రైతుల ఖాతాలకు

ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేయాలి

- కల్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా - ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఖరీఫ్ సీజన్లో కరువుతో పంటలు దెబ్బతిన్న రైతాంగానికి తక్షణమే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కల్లూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కె.ప్రభాకర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి మధు మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో 25 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 22 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది కానీ నష్టపరిహారం రైతుల ఖాతాలో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రకటన చేస్తే ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికల నియమావళి సాకుగా చెప్పి రైతాంగానికి ఎటువంటి సహాయం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునే అవకాశం ఉన్నదన్నారు. ఈ రకమైన పరిస్థితి రైతులకు నష్టం కలిగించేది తప్ప మరొకటి కాదన్నారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వైసిపి ప్రభుత్వం రైతాంగానికి కరువు సహక చర్యలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ప్రకటించిన ఇన్పుట్ సబ్సిడీని తక్షణమే రైతుల ఖాతాల్లోజమ చేయాలని అన్నారు. వలసలు నివారణకు ఉపాధి పనులు కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించాలన్నారు. రాష్ట్రంలో కరువుతో నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రూ. రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు. కల్లూరు తహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈశ్వరయ్య, మద్దయ్య, పుల్లన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి : జిల్లాలోని అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, రంగరాజు, సిఐటియు నాయకులు రంగస్వామి శ్రీనివాసులు అన్నారు. తుగ్గలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు, రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించకపోవడం విచారకరమన్నారు. అనంతపురం జిల్లా సమీపంలో ఉన్న తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినకపోవడం పాలకుల నిర్లక్ష్యం అన్నారు. కరువు మండలాన్ని ప్రకటించాలని ధర్నాలు ఆందోళనలు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికే రైతులు, వ్యవసాయ కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాస్తారోకో ధర్నాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

తుగ్గలిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాజీ చైర్మన్ శమంతకమణి సొంత నిధులతో

మార్కెట్ యార్డ్‌లో మినరల్ వాటర్ ప్లాంట్

- ప్రారంభించిన ఎమ్మెల్యేలు హఫీజ్ ఖాన్, కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే దృఢ నిశ్చయంతోనే ఈ రోజు మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశామని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శమంతకమణి అన్నారు. సోమవారం కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ శమంతకమణి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సొంత నిధులతో రైతులకు శుభ్రమైన నీటిని అందించడం కోసం ఇంత పెద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమన్నారు. రైతుల సేవకు నిరంతరం కష్టపడే నగరురూ సుబ్రమణ్యం ఆలోచనలకు అనుగుణంగా ఆయన కుటుంబం ఇలాంటి మంచి నిర్ణయాన్ని అమలు చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం శమంతకమణి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పని చేసిన రోజుల్లోనే రైతులకు మంచి శుద్ధమైన నీటిని అందించాలని నిర్ణయించుకున్నామని, ఆ కోరిక నేటికి తీరిందన్నారు.మార్కెట్ కు వచ్చే రైతులకు ఇస్కాన్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాన్ని ఆ రోజుల్లో ఏర్పాటు చేశామని, తాగడానికి నీటిని అందించాలనే కోరిక నేటితో తీరిందన్నారు. రైతుల సంక్షేమాన్ని నగరూరు కుటుంబం మరువదని, కీర్తిశేషులు నగరురూ సుబ్రమణ్యం పేరుతో సొంత నిధులతో బోరు వేయించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్ని అందించదన్నారు. రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, అలాంటి రైతుల క్షేమంగా ఉండేలా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె తెలిపారు. అనంతరం మార్కెట్‌లో చలివేంద్రాలను ఎమ్మెల్యే కాటసాని ప్రారంభించారు. కార్పోరేషన్ వైస్ చైర్మన్ ఎస్. రేణుక, కార్పొరేటర్ శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బిమేశ్వర రెడ్డి, డైరెక్టర్ కేశవరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

హౌసింగ్ కి సంబంధించి మెగా కంప్లీషన్ డ్రైవ్ కింద నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని, స్టేజ్ కన్వర్షన్‌లో జీరో ఉంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన హౌసింగ్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్‌కు సంబంధించి మెగా కంప్లీషన్ డ్రైవ్ కింద నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలలో గత వారం మద్దికేర, సి.బెళగల్ , కోడుమూరు మండలాలు స్టేజ్ కన్వర్షన్‌లో జీరో పురోగతి నమోదు చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ తహసీల్దార్లను , ఇఒఆర్‌డిలను ఆదేశించారు. కుల గణన సర్వే లో కొన్ని కులాల నుండి వచ్చిన అభ్యంతరాలకు సంబంధించిన జాబితాలను బుధవారం సాయంత్రం లోపు తమకు పంపాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి సంబంధించి 100 రోజుల పనిదినాలను కుటుంబాలకు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎంపిడిఒలను ఆదేశించారు. వాలంటీర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే, ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ చేయించడంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి స్థాయిలో పురోగతి చూపించాలని కలెక్టర్ ఎంపిడిఒలను ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఒ మధుసూదనరావు, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, జిల్లా ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అప్రెంటీస్ విధానం రద్దు చేయాలి

- యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిఒ ప్రతుల దహనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అప్రెంటిస్ విధానం ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు గాంధీ విగ్రహం దగ్గర యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిఒ ప్రతులను దహనం చేశారు. ఉపాధ్యాయ రంగంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను కావాలని సృష్టిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ, నిరుద్యోగ యువకులను మోసం చేసే విధంగా ముందుకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. డిఎస్‌సి నోటిఫికేషన్‌లో సుదీర్ఘకాలం అనేక పోరాటాలు చేసి రద్దు చేసుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరింప చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం అన్యాయమన్నారు. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేస్తూ కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటీ , జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువ, జిల్లా కార్యదర్శులు తిమన్నా, దుర్గ, సోమన్న, అనుమన్నా, రాముడు, మోహన్, ఇబ్రహీం, నారాయణ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

జిఒ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

పతకాలు సాధించే

క్రీడాకారులకు మంచి భవిష్యత్తు...

- ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పతకాలు సాధించే క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలను ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా క్రీడాకారుల కోసం అనేక క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. అంతేకాకుండా జాతీయస్థాయిలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు సైతం నగదు పురస్కారాలు అందించి వారికి ఆర్థిక చేయూతను అందిస్తున్నారన్నారు. అనంతరం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ క్రీడా శాఖ చైర్మన్ గా ఉమ్మడి కర్నూలు వ్యాప్తంగా ఇండోర్ స్టేడియాల నిర్మాణానికి కృషి చేశానన్నారు. కర్నూలులోని అవుట్డోర్ స్టేడియంలోని బాస్కెట్ బాల్ కోర్టు ఆధునికరణ కోసం రూ.72 లక్షల వ్యయంతో అనతికాలంలోనే పూర్తి చేశామన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ సిఇఒ రమణ, జిల్లా బాస్కెట్ బాల్ సంఘం కార్యదర్శి భాను ప్రకాష్, సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

విచారించి న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరగా స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్‌పి ఆదేశించారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో ఎస్‌పి జి.కృష్ణకాంత్ సోమవారం స్పందన నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందనకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు. అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ నాగరాజు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

ముగిసిన జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

నగరంలోని స్థానిక శ్రీరామ్ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ మనక్ ప్రదర్శన రెండు రోజులపాటు నిర్వహించారు. జిల్లాలోనే వివిధ పాఠశాలలనుండి 134 ప్రాజెక్టులు, ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ కర్నూల్ డిప్యూటీ డిఇఒ హనుమంతరావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొని తమ ప్రతిభ పాటవాలను చాటుకోవాలని కోరారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ఇ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ రెడ్డి, ఆదోని డిప్యూటీ డిఇఒ వెంకట రామిరెడ్డి, జిల్లా సైన్సు అధికారి రంగమ్మ కర్నూలు ఎంఇఒ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న శామ్యూల్‌పాల్

స్కూల్ ఆయాలకు పని ఒత్తిడి తగ్గించాలి

ఎడికి సిఐటియు ఆధ్వర్యంలో వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కూల్ ఆయాలకు పని ఒత్తిడి భారాన్ని తగ్గించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ ఎడి సామ్యూల్ పాల్ ను కలిసి స్కూల్ ఆయాల సమస్యల పరిష్కారానికి సంబంధించి వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలల్లో గంట కొట్టించడం, అటెండర్ పనులు చేయించడం, వాచ్మెన్ పనిచేయిస్తున్నారన్నారు. నాడు నేడు పనుల కింద ఎక్కువ రూములు ఏర్పాటు చేయడం వలన పని భారం కూడా పెరిగిందన్నారు. పని కావాల్సిన మెటీరియల్ కూడా ఆయానే తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆయాలకు పని తగ్గించడానికి 150 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని, హక్కులను అడిగిన ఆయాలపై అధికారుల వేధింపులు అరికట్టాలని కోరారు. అనంతరం లేడీస్ స్పందిస్తూ ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జె.లక్ష్మి, మద్దమ్మ, మేరమ్మ, రాజేశ్వరి, సుజాత, సరోజమ్మ, రామలక్ష్మి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

స్పందనకు అధికారులు డుమ్మా

ప్రజాశక్తి-మద్దికేర

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే స్పందన కార్యక్రమానికి సోమవారం అధికారులు నామమాత్రంగానే హాజరయ్యారు. ప్రతి మండల స్థాయి అధికారి సమావేశానికి హాజరు కావలసి ఉండగా మండల మెజిస్ట్రేట్, హౌసింగ్, మండల పరిషత్ అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఇతర శాఖల అధికారులకు సమస్యలు చెప్పేందుకు వచ్చిన వారికి అధికారులు లేక వెనుతిరిగి పోవాల్సి వచ్చింది. ప్రభుత్వం మంచి ఆశయంతో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్నికి అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి స్పందన కార్యక్రమానికి అధికారులు హాజరయ్యేలా చూడాలని ప్రజలు కోరారు.

16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్,మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనిసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయి,నగర ఉపాధ్యక్షులు ఎం.రాజశేఖర్, నగర ప్రధాన కార్యదర్శి మారెళ్ల విజయరామాంజనేయులు విజ్ఞప్తి చేశారు. సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ సమావేశం సుర్జీత్ భవన్‌లో నిర్వహించారు. గౌస్ దేశాయి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇచ్చిన హామీల అమలు చేయలేదన్నారు. రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తున్నందున దేశంలో ఉద్యోగ ,కార్మికులు, అసంఘటిత కార్మికులు, రైతులు సామాన్య ప్రజలు అందరూ నష్టపోతున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని, వంద రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తామని, అవినీతిని అరికడతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, స్విస్ బ్యాంక్ లో నల్లధనాన్ని తెచ్చి ప్రతి పౌరుడు అకౌంట్ లోరూ.15 లక్షల రూపాయలు వేస్తామని వాగ్దానాలన్నీ చెప్పి10 సంవత్సరాలు పూర్తికావస్తున్న అమలు చేయకపోగా మన్ కి బాత్ పేరున ప్రధాని ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అమ్ముతూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడి పోయే రకంగా ఉపాధి కల్పించే పరిశ్రమలను మూసివేసి మేడిన్ ఇండియా, మేకింగ్ ఇండియా అని అబద్ధ ప్రచారాలు చేస్తున్నాడని తెలిపారు. మతాల పేరున కులాల పేరున ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రజల మధ్య విభజన తెచ్చి మహిళల పైన అత్యాచారాలు, హత్యలు చేస్తున్నారన్నారు. లేని చరిత్రను ఉన్నదిగా ప్రజలను నమ్మిస్తూ రాముని పేరునదేశాన్ని దోచుకుంటున్నారని అన్నారు. రైతు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ రైతు పోరాటాలకు తలొగ్గి క్షమాపణ చెప్పిన నరేంద్ర మోడీ దొడ్డి దారిన ఆ చట్టాలను అమలు చేస్తున్నందున రైతులు మరోసారి పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మికులను మోసం చేస్తూ కనీస వేతనాలు అందకుండా చేస్తూ హక్కులు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. దేశంలో కార్మికులు,రైతులు,లౌకికవాదులు, స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని ఈ సమ్మెను అన్ని వర్గాల ప్రజలు కార్మికులు,రైతులు స్వచ్ఛందంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిఐటియు సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

రవీంద్రలో టెలికాం రంగం పై సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : నగర శివారులోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పురోగమిస్తున్న టెలికాం రంగం, యువత ఉపాధి అవకాశాలు అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం వికసిత భారత్ 2047 లో భాగంగా కళాశాలలో జరుగుతున్న అనేక కార్యక్రమాలలో తొలిసారిగా రీజినల్ హెడ్ టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ రిటైర్డ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫ్లైట్ లెఫ్టినెంట్ నోముల ప్రసాద్ టెలికాం రంగంలో జరుగుతున్న విప్లవాత్మక అభివృద్ధి, దీనిద్వారా యువతకు ఉపాధి అనే అంశం పై చక్కగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జివిఎం. మోహన్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ కెఇ. శ్రీనివాస మూర్తి , ఇన్నోవేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. జయలక్ష్మి ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.720 కోట్లతో నగరాభివృద్ధి

ఎమ్మెల్యే హఫీజ్ ,మేయర్ బివై.రామయ్య

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

నగరంలో ప్రతి వార్డులో కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి కనబడుతుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్‌ఖాన్, నగర మేయర్ బివై. రామయ్య పేర్కొన్నారు. సోమవారం 46వ వార్డులో పలు కాలనీల్లో రూ.2.65 కోట్ల అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శిలాఫలకాల నిర్మాణాలు మాత్రమే చాలా బాగా చేశారని, పనులు చేయలేదన్నారు. పాలకవర్గం వచ్చినా మూడేళ్లలో రూ.720 కోట్లతో 1736 రకాల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇందులో ఎన్నో కీలకమైనవి ఉన్నాయనన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు తాగునీటి ఎద్దడి నివారణ, క్లీన్ అండ్ గ్రీన్ వంటి పనులకు కూడా ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ముందెన్నడూ లేని విధంగా ఒక్కోపార్కును ఒక ప్రత్యేకతతో అభివృద్ధి చేశామని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశామన్నారు. ఇలాంటి పాలనా మరెవరికీ సాధ్యం కాదన్నారు. ఎమ్మెల్యే హఫీజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు తప్ప ప్రారంభోత్సవాలు ఎక్కడైనా కనబడ్డాయా అని ప్రశ్నించారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా, నాణ్యతలో రాజీ పడకుండా ఈ ఐదేళ్ళలో కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, స్టాండింగ్ కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు, ఎంఇ.షాకీర్, డిఇఇ నరేష్, ఎఇ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు సురేష్, ఆంజనేయులు, కమాల్‌బాషా, బాస్కర్ రెడ్డి, మల్లికార్జున, చందు, అంజి, పల్లవి పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హఫీజ్ ,మేయర్ బివై.రామయ్య

హాకీ విజేత కడపజట్టుకు ట్రోఫీని అందజేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

హాకీ విజేత కడప జట్టు

ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్ షిప్ పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఫైనల్లో కడప జట్టు 2-1 గోల్స్‌తో అనకాపల్లి జిల్లాపై నెగ్గి ఛాంపియన్‌షిప్ సాధించింది. రన్నర్‌గా అనకాపల్లి జట్టు నిలిచింది. పశ్చిమగోదావరికి మూడవ స్థానం కర్నూలుకు నాలుగో స్థానం దక్కింది. ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.శంకర్ శర్మ, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు బి.రామాంజనేయులు కలిసి విజేతలకు ట్రోఫీలు పతకాలు, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. డాక్టర్ బి.శంకర్ శర్మ మాట్లాడుతూ ఓటమితోనే గెలుపు సాధ్యమవుతుందన్నారు. క్షణికావేశంతో ఈ మధ్యకాలంలో చిన్న పిల్లలు పరీక్షలు ఫెయిలయ్యామని, ఓడిపోయామని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడాకారులు శరీర సౌష్టవం, ఆరోగ్యంతో పాటు అటువంటి క్షణికావేశాల గురికాకుండా క్రీడా స్ఫూర్తిని చాటి పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హాకీ సంఘం కార్యదర్శి దాసరి సుధీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, హాకీ ఆంధ్ర ప్రతినిధి థామస్ పీటర్, ఎక్సైజ్ శాఖ మేనేజర్ విశ్వమోహన రెడ్డి, వినోద్ జోషి, క్రీడా సంఘ ప్రతినిధులు శ్రీనివాసులు, గంగాధర్ లతోపాటు సీనియర్ క్రీడాకారులు విజేతలయిన క్రీడాకారులను అభినందించారు.

వైసిపిని బంగాళాఖాతంలో కలిపేద్దాం: గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న వైసిపిని బంగాళాఖాతంలో కలిపేద్దామని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరు అర్బన్ 34 వ వార్డ్ ఆయేషా మస్జీద్ లైన్ లలో బాబు శ్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలని లో సమస్యలు తెలుసుకుంటూ, వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధాలనాలను తెలియజేస్తూ, చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎస్వి.రామకృష్ణ,వార్డ్ నాయకులు దాకేష్ గౌడ్, మొహమ్మద్ రఫీ తదిరులు పాల్గొన్నారు.



రైతులకు పంట నష్ట పరిహారమివ్వాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు - తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గత 2023వ సంవత్సరంలో దెబ్బతిన్న పంటలకు తక్షణమే పంట నష్ట పరిహారమివ్వాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023లో ఆదోని మండలంలో కరువుగా ప్రకటించారని తెలిపారు. ఇప్పటికీ పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్ పరిహారం ప్రభుత్వం అందజేయ లేదని విమర్శించారు. పంట నష్టపోయిన రైతులకు మిర్చికి రూ.50 వేలు, పత్తికి, వేరుశనగకు రూ.30 వేల పరిహారం చెల్లించాలని కోరారు. రూ.2 లక్షల వరకు బ్యాంకుల్లో రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, బిజెపికి వంత పాడుతున్న వైసిపి ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అదానీకి బటన్లు నొక్కుతున్నట్లు రైతులకు మాత్రం నొక్కడం లేదని తెలిపారు. రైతులకు పంట నష్టపరిహారం అందించాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా రైతులు, కూలీలు, కార్మికులు బంద్ నిర్వహిస్తున్నారని, జయప్రదం చేయాలని కోరారు. అనంతరం తహాశీల్దార్ హసీనా సుల్తానాకు వినతి పత్రం అందజేశారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, రైతుసంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాష పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రైతు సంఘం నాయకులు అబ్దుల్ అధ్యక్షత వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు మంతు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు లక్ష్మినరసయ్య, రాజు, రామన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి రాముడు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, రమేష్, కృష్ణ పాల్గొన్నారు. **దేవనకొండ** తహాశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. రైతుసంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షత వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, రైతుసంఘం నాయకులు శ్రీరాములు, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, రైతుసంఘం నాయకులు యూసుఫ్ బాష, బడే సాబ్, పాండు, జబ్బార్, కెపి.రాముడు, లక్ష్మిరెడ్డి, కంకునూరు శ్రీనివాసులు, మార్కండేయులు, నాగరాజు, లింగన్న, కొలుట్ల పాల్గొన్నారు. **ఆలూరు** తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహాశీల్దార్ వి.చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం మండల కార్యదర్శి ఈరన్న, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి, నాయకులు షాకీర్, గౌస్, మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు. **హోళగుంద** తహాశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, రైతుసంఘం నాయకులు రవికుమార్, పంపన్న, ఈరన్న, బసవరాజు పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు వేసిన పత్తి, మిరప, ఉల్లి, వేరుశనగ, ఆముదం, సజ్జ పంటలు పూర్తిగా ఎండిపోయాయని, కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య డిమాండ్ చేశారు. స్పందనలో ధర్నా చేసి తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఈరన్న, నాయకులు ఉల్లిగయ్య, రామాంజనేయులు, మారయ్య వీరేష్, తాయన్న, ఎల్లప్ప పాల్గొన్నారు. **ఆస్పరి** తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ ఈరమ్మకు వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, మండల అధ్యక్షులు మధు రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు రవి, వినోద్, నరేంద్ర, ఈరన్న, మల్లి పాల్గొన్నారు. **చిప్పగిరి** తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, మండల నాయకులు గోపాల్ పాల్గొన్నారు. **హాలహర్విలో** తహాశీల్దార్ బ్యూలాకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు ధనుంజయ, సిపిఎం మండల నాయకులు కృష్ణ, పాల్గొన్నారు. **పెద్దకడుబూరు** తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, నాయకులు తిక్కన్న, రైతులు పాల్గొన్నారు.

ఆదోనిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దేవనకొండలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఆస్పరిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కౌతాళంలో

చిప్పగిరిలో

ఆలూరులో

'సిద్ధం'ను విజయవంతం చేయాలి

- వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

'సిద్ధం' గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

ఈనెల 18న అనంతపురంలో జరిగే 'సిద్ధం'ను విజయవంతం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, మాజీ ఎంపీ బుట్టా రేణుక కోరారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో 'సిద్ధం' గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు 'సిద్ధం' కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. వైసిపి నాయకులు నీలకంఠ, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, వైసిపి పట్టణ సమన్వయకర్త కదిరికోట సునీల్ కుమార్, బుట్టా రంగయ్య, నీలకంఠ, రాజారత్నం, రియాజ్, చాంద్ బాషా పాల్గొన్నారు.

బిసిలకు టికెట్ ఇస్తే..
టిడిపి తరపున ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

- డాక్టర్ మాచాని సోమనాథ్

ప్రజాశక్తి - గోనెగండ్ల

మాట్లాడుతున్న డాక్టర్ సోమనాథ్

ఎమ్మిగనూరు అసెంబ్లీ టికెట్‌ను బిసిలకు కేటాయిస్తే టిడిపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాను సిద్ధమని డాక్టర్ మాచాని సోమనాథ్ తెలిపారు. సోమవారం మండలంలోని వేముగోడు గ్రామంలో మాజీ ఎంపిపి కెవి.కృష్ణారెడ్డి, గోనెగండ్లలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ బాల బ్రహ్మయ్య ఆచారి ఇళ్లలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ టికెట్ బీసీలకు ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తమ ముత్తాత పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎమ్మిగనూరు అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే ఆయన బాటలో నడిచి నియోజకవర్గంలో అందరినీ సమన్వయం చేసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగానే టిడిపిని బలోపేతం చేసేందుకు అవకాశం వస్తే తనను ఆదరించి సహకరించాలని మండలంలోని వివిధ గ్రామాల నాయకులను కలిసి కోరానని చెప్పారు. వెంకటేశ్వర రెడ్డి, లలిత్ కుమార్ జైన్, మాజీ వైస్ ఎంపిపి బుడ్డప్ప, టిడిపి నాయకులు చెన్నల రాయుడు, కౌలుట్లయ్య నాయుడు, గొల్ల లక్ష్మీనారాయణ, గద్వాల కౌలుట్లయ్య, అక్బర్ వలీ, బాబు నాయుడు పాల్గొన్నారు.

ఎంఇఒ-1గా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

బాధ్యతలు స్వీకరిస్తున్న రాజేంద్రప్రసాద్

ఆదోని ఎంఇఒ-1గా రాజేంద్రప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంఇఒ శివరాములు గత నెల 31న విరమణ పొందారు. ఇన్‌ఛార్జీ ఎంఇఒగా ఆస్పరి ఎంఇఒ రాజేంద్ర ప్రసాద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి ప్రధానోపాధ్యాయులుగా, తర్వాత ఎంఇఒ-1గా రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి పనినీ సకాలంలో పూర్తిచేయడం తన లక్ష్యమని చెప్పారు. ప్రతి పాఠశాలనూ సందర్శించి విద్యా ప్రమాణాలను, నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలల్లో వంద శాతం అమలయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. ఎంఇఒ-2 శ్రీనివాసులు, సిఆర్‌పిలు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మండలంలోని చిలుకలడోన గ్రామానికి చెందిన మృతురాలు బోయ ఉరుకుందమ్మ కుటుంబానికి టిడిపి యువ నాయకులు మాధవరం రామకృష్ణారెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం గ్రామానికి చెందిన బోయ లాలప్ప భార్య ఉరుకుందమ్మ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రామకృష్ణారెడ్డి చిలుకలడోన గ్రామానికి చేరుకుని ఉరుకుందమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. గ్రామ నాయకులు, మాజీ సర్పంచి నర్సన్న, రామకృష్ణ, రామన్న, కౌలుట్ల, నాగరాజు ఉన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - మంత్రాలయం

దేశంలో సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనం ఆవరణలో మండల నాయకులు ప్రాణేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వేతనాలు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల్లో మార్పులు చేసే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని కోరారు. అనంతరం సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కన్వీనర్‌గా భీమేశ్వరి, కో కన్వీనర్లుగా ప్రాణేష్, పుష్ప, సభ్యులుగా నాగన్న, లక్ష్మన్న, రఘు, విశాలాక్షి, కమలమ్మ, కల్యాణి, శ్వేత, రాధ, పెద్దయ్య, దేవేంద్ర, ప్రసంగిని ఎన్నుకున్నారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు జయరాజ్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విశాలాక్షి, భీమేశ్వరి, ప్రమీలమ్మ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు పుష్పలత, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగన్న పాల్గొన్నారు. **ఆలూరు**లోని జ్యోతిబసు భవన్‌లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి అధ్యక్షతన ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యకాస రాష్ట్ర నాయకులు భూపేష్, సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్‌ను చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రైతు, కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్ చేపడుతున్నాయని చెప్పారు. ఈ బంద్‌కు అందరూ సంపూర్ణ మద్దతు తెలిపి, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతుసంఘం నాయకులు ఈరన్న, గోపాల్, ఎఐటియుసి నాయకులు శివ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఆలూరులో మాట్లాడుతున్న నాయకులు

స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- సబ్ కార్యాలయ సూపరింటెండెంట్ శేషయ్య

ప్రజాశక్తి - ఆదోని

లబ్ధిదారుల నుంచి స్వీకరించిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని, లేకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ శేషయ్య హెచ్చరించారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల లబ్ధిదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవస్థ పట్ల నమ్మకం కలిగేలా స్పందన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లో సరైన సమాచారం ఇవ్వకుండా ఖాళీగా ఉంచకుండా చూసుకోవాలన్నారు. అర్జీదారులను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్య పరిష్కారం అవుతుందా లేదా స్పష్టంగా అర్జీదారునికి అర్థమయ్యే విధంగా వివరించాలని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నూతన బియ్యం కార్డులో తమ ఇంటి నెంబర్ నమోదు కాలేదని, ఇంటి నెంబర్ నమోదు చేయాలని కోసిగికి చెందిన నిజాముద్దీన్ కోరారు. ఈనెల 8న ఆదోని మండలం కపటి గ్రామానికి చెందిన కల్యాణ బసవేశ్వర దేవాలయం హుండీలో కానుకల దొంగతనం జరిగిందని, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీబసవేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు శివ, శంకరయ్య కోరారు. తనకు సంబంధించిన సర్వే నెంబర్ 450 ఎలో 0.95 సెంట్లు, 450 సిలో 4.80 ఎకరాల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించిందని, ప్రస్తుతం ఆ భూమి ఆన్‌లైన్‌లో వేరే వారి పేరు నమోదయిందని, ఆ భూమిపై కోర్టు పరిధిలో విచారణలో ఉందని, తీర్పు వచ్చేవరకు ఆ భూమిని డిస్‌ప్యూట్‌లో నమోదు చేయాలని పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి గ్రామానికి చెందిన ఉరుకుంద కోరారు. తనకు చర్మకారుని పింఛను మంజూరు చేయాలని కౌతాళం మండలం వల్లూరు గ్రామానికి చెందిన హరిజన ఏసయ్య అర్జీ అందజేశారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌పిఒ నివాసులు, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజినీర్ రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ సత్యవతి, ఆర్‌టిఒ నాగేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ, డిప్యూటీ తహాశీల్దార్ కౌసార్ భాను, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహాశీల్దార్ వలి బాష పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న అధికారులు

స్వామివారిని దర్శించుకున్న మల్లప్ప

ఘనంగా మార్కండేయ స్వామి జయంత్యుత్సవం

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని మార్కండేయ స్వామి జయంత్యుత్సవం వైభవంగా సాగింది. మార్కండేయ స్వామి ఆలయావరణలో విగ్రహ ప్రతిష్టాపన, హోమాలు, యాగాలు నిర్వహించారు. స్వామి వారి ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. మార్కండేయ స్వామిని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జీ మల్లప్ప, మాజీ ఎమ్మెల్యే రాయచోటి రామయ్య, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ బుదరపు లక్ష్మన్ దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప రూ.25 వేలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. సాయంత్రం పురవీధుల గుండా స్వామివారి రథోత్సవాన్ని ఊరేగించారు. రంగస్వామి, నాగరాజు, హంపయ్య, గోవిందరాజులు, రామాంజనేయులు, చిలక శేఖర్, బోడ నరసింహులు, శ్రీనివాసులు, సత్యనారాయణ, కంచె మోహన్ ఉన్నారు.

జోనల్‌స్థాయిలో 'జిఎస్‌ఆర్' ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో విశ్వం టెక్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో జిఎస్‌ఆర్ హైస్కూల్ విద్యార్థి జిడి.భరత్ ప్రతిభ కనబరచి మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. సోమవారం ఆదోనిలోని జిఎస్‌ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల యాజమాన్యం జి.గోపాల్ రెడ్డి, సత్యాశ్రీ, విజయ్ కుమార్ మాట్లాడారు. విద్యార్థి భరత్‌ను, విజయానికి తర్ఫీదు ఇచ్చిన అధ్యాపకులు జ్యోత్స్నను అభినందించారు. వచ్చే నెలలో జరిగే జిల్లాస్థాయిలో కూడా రాణించాలని కోరారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంపు కడుతున్న శ్రీమఠం ప్రధాన ఆర్చి

- రోడ్డు పైకెక్కి పారుతున్న డ్రెయినేజీ నీరు
- సర్పంచి భీమయ్య చొరవతో ఛాంబర్ శుభ్రం

రోడ్డుపై పారుతున్న డ్రెయినేజీ నీరు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం ప్రధాన ఆర్చి ముందు రోడ్డుపై డ్రెయినేజీ నీటి పారి దుర్వాసన వెదజల్లుతోంది. భక్తులకు ఇబ్బందులు కలిగిస్తుండడంతో సర్పంచి తెల్లబండ్ల భీమయ్య చొరవ తీసుకుని డ్రెయినేజీ ఛాంబర్‌ను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించారు. గత మూడు రోజులుగా డ్రెయినేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తూ పాదచార భక్తులు అవస్థలు పడుతున్నారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో రూ.10 కోట్లతో గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇంజినీర్ ప్లాన్ నిర్వాకం వల్ల ఎత్తు వైపునకు నీటిని మళ్లించి తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న బావిలోకి వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న బావిలో పడిన నీటిని మోటారు ద్వారా పంపింగ్ చేసి సమీపంలో ఉన్న నల్ల వాగు వద్ద నిర్మించిన ట్యాంకుకు వదిలారు. ప్రస్తుతం గ్రామంలో జనాభా పెరిగింది. గ్రామంలో సుమారు వంద ప్రయివేట్ లాడ్జీలు వెలిశాయి. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రద్దీ కూడా పెరిగింది. డ్రెయినేజీ వ్యవస్థ ద్వారా నీటి పారుదల శాతం పెరగడంతో ఎక్కడో ఒక చోట ప్లాస్టిక్ వస్తువులు అడ్డు పడి నీటి ప్రవాహం ఆగిపోయింది. డ్రెయినేజీ ఛాంబర్ ద్వారా బయటకు నీరు రావడంతో రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసన కొడుతుండడంతో భక్తులు ముక్కులు మూసుకుని వెళ్లే పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై సర్పంచి భీమయ్య చొరవ తీసుకుని ఛాంబర్ శుభ్రతకు చర్యలు చేపట్టారు. భక్తుల రద్దీ పెరిగిందంటే ఈ సమస్య తలెత్తడం మామూలుగా మారింది. ఇటు ప్రభుత్వం, అటు శ్రీమఠం యాజమాన్యం చొరవ తీసుకుని కొత్త డ్రెయినేజీ పైపు లైన్లు వేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు.

'శశికళ'కు టిడిపి టికెట్ ఇవ్వాలి

- కురువ సంఘం నాయకులు

ప్రజాశక్తి - హోళగుంద

డిప్యూటీ మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్‌కు టిడిపి ఆలూరు టికెట్ ఇవ్వాలని కురువ సంఘం నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని సాయిబన్న దర్గాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శశికళ కృష్ణమోహన్ మామ మార్లమడికి వెంకట్రామప్ప టిడిపి ఆవిర్భవించినప్పటి నుంచి పార్టీకి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఆయన మృతి చెందిన తర్వాత మృతదేహంపై పార్టీ జెండాను కప్పాలని ఆనాటి టిడిపి నాయకులు కెఇ.ప్రభాకర్, వైకుంతం మల్లికార్జున, మసాలా గోపి, అట్టేకల్లు బాబు, టిడిపి ముఖ్య నాయకులను కోరి టిడిపి జెండాను కప్పించుకుని దహనసంస్కారాలు చేయించుకున్నారని చెప్పారు. నియోజకవర్గంలో కురువలు 65 వేల జనాభా ఉందని, నియోజకవర్గంలో ఇప్పటివరకు ఓటు బ్యాంకుగా ఉన్న తమ సామాజిక వర్గానికి టిడిపి టికెట్ ఇస్తే కచ్చితంగా గెలిపించుకుంటామని తెలిపారు. మాదాసి, మాదారి కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లార్తి పెద్ద దర్గన్న, మాదాసి, మాదారి కురువ రిజర్వేషన్ల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జప్ప, తాలూకా మఠం మహేష్, ఎమ్‌డి.హల్లి రంగస్వామి, కురువ సంఘం అధ్యక్షులు ముద్దటమాగి బీరప్ప, మార్లమడికి చంద్ర, నల్లారెడ్డి, వెంకోబా, మల్లప్ప, గజ్జహల్లి మారెప్ప, లింగంపల్లి గాదిలింగప్ప, నాగరాజు, తిక్కన్న, హెబ్బటం భీమేష్, శేషప్ప, మాదేవా, తాతప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కురువ సంఘం నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న గిడ్డయ్య

16న గ్రామీణ బంద్‌కు సంపూర్ణ మద్దతు : సిపిఐ

ప్రజాశక్తి - ఆదోని

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక, జాతీయ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్ తెలిపారు. సోమవారం ఆదోనిలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపదలను బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలను అదాని, అంబానీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెబుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నరసప్ప, ఎల్లప్ప పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఇంటి పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలో పెండింగ్‌లో ఉన్న జగనన్న ఇంటి స్థలాల పట్టాలను వెంటనే ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు కోరారు. సోమవారం తహాశీల్దార్ శ్రీధర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని చాలా గ్రామాల్లో పేదలు వలసలు వెళ్లిపోయారని, ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లు పరిశీలించి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఇంటి స్థలాలు లేక ఒక్క ఇంట్లో ఇద్దరు, ముగ్గురు కుటుంబాల వారు ఉన్నారని తెలిపారు. జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు నాగన్న, దేవరం ప్రాణేష్, అంజి పాల్గొన్నారు.

అప్రెంటీస్ విధానం దుర్మార్గం

- యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అప్రెంటీస్ విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమని యుటిఎఫ్ నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 56ను నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్‌లో యుటిఎఫ్ నాయకులు ఎస్.దావీదు, ఎన్.నాగమణి, జె.ఎల్లప్ప, నరసింహులు, దేవపాల్ ఆధ్వర్యంలో జిఒ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయ రంగంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించకపోగా, కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ యువకులను మోసం చేసే విధంగా డీఎస్సీని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. సుదీర్ఘకాలం పోరాటాలు చేసి రద్దు చేసుకున్న అప్రెంటీస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరింపజేస్తూ ఉత్తర్వులు విడుదల కావడం దుర్మార్గమని విమర్శించారు. ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ సభ్యులు కౌలన్న, వై.రామాంజినేయులు, రాఘవేంద్ర, చంద్రపాల్, శివకుమార్, రామ్మోహన్, శాంతిరాజు, ఎ.భాస్కర్, జి.బాబు, రంగన్న, సుధాకర్, శాంతన్న దుబ్బన్న, నాగరాజు, అరవిందమ్మ, గురుస్వామి, కె.రాజు, కె.శాంతన్న, దేవేంద్ర బాబు పాల్గొన్నారు.

జిఒ కాపీలను దహనం చేస్తున్న నాయకులు

వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ శివారు రణమండల కొండల్లో దాడులు నిర్వహించి వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు 1వ పట్టణ సిఐ తేజా మూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. నాటు సారా తయారీ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు కార్డెన్ సెర్చ్‌లో భాగంగా దాడులు నిర్వహించి సామగ్రిని ధ్వంసం చేసి నిందితులపై కేసు నమోదు చేశామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్ణాటక మద్యం, నాటుసారా విక్రయిస్తున్నట్లు సంబంధిత వ్యక్తుల సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

NAME CHANGE

I, ISMAT FATIMA (Old Name), R/of Flat No.102 PRAGATHI RESIDENCY-1, NEW KRISHNA NAGAR, KURNOOL, AP -518002. I have changed my name to ISMATH FATIMA (New Name).

ప్రకటన

నా క్లయింట్ జాలాది బుచ్చిబాబు, తండ్రి : కోటేశ్వరరావు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన లింక్ దస్తావేజు నెం. 1700/1996, 8-4-1996 ఎస్ఆర్ఓ-కుక్కట్‌పల్లి. కర్నూలులో ప్రయాణంలో పోయినది. కర్నూలులో పోలీస్ ఫిర్యాదు అండ్ ఎఫ్ఐఆర్ నెం. MLD 012100017920, తేది : 21-1-2021, దీనిపై తదుపరి క్రయ దస్తావేజు నెం. 5997/2023 గా రిజిస్ట్రేషన్ నా క్లయింట్ పేరుపై జరిగి మరియు గృహరుణం రీత్యా ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, కుక్కట్‌పల్లి వారిని కోరగా రుణం మంజూరులో భాగంగా ఈ ప్రకటన.

షెడ్యూల్ ఆస్తి వివరాలు : ప్లాట్ నెం. ఎ-2, ఫస్ట్‌ఫ్లోర్, మైత్రి సదన్, డోర్ నెం. 2-22-1/156/5, కుక్కట్‌పల్లి గ్రామం, మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణా రాష్ట్రం

కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినములలోపుగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియ జేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేస్తున్నాను.

కె.దేవీ ప్రియాంక, న్యాయవాది
డోర్ నెం. 19-140, ముక్కపాటి టవర్స్ ప్రక్కన,
ప్రసాదంపాడు, విజయవాడ - 521108.
ఫోన్ : 79816 74873

నంద్యాలలో జీవో ప్రతులను దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

అప్రెంటీస్ విధానం దుర్మార్గం

- యుటిఎఫ్ ఆధ్వర్యంలో జీవో కాపీలు దహనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అప్రెంటీస్ విధానాన్ని ప్రవేశ పెట్టడం దుర్మార్గమని, తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అప్రెంటీస్ విధానాన్ని ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జీవో కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పివి ప్రసాద్, గౌరవాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ మాట్లాడారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఉపాధ్యాయ రంగంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను కావాలని సృష్టిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ యువకులను మోసం చేసే విధంగా డిఎస్‌సిని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. నేడు విడుదలైన డిఎస్‌సి నోటిఫికేషన్‌లో సుదీర్ఘకాలం అనేక పోరాటాలు చేసి రద్దు చేసుకున్న అప్రెంటీస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరింపచేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం దుర్మార్గమని, ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ కొత్తగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు రాంమోహన్, రామకృష్ణుడు, అరవింద్, ఖాసీం, ప్రేమకాంత్, వెంకటేశ్వర్లు, బాలస్వామి, శేఖర్, శంకర్, రామకృష్ణా రెడ్డి, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డిఎస్సీ నోటిఫికేషన్‌లో అప్రెంటీస్ విధానం వద్దని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి బివై సుబ్బా రాయుడులు ఖండించారు. డోన్ గాంధీ సర్కిల్ దగ్గర యుటిఎఫ్ ఆధ్వర్యంలో జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, శ్రీనివాసులు, రహీం, రమేష్ నాయుడు, చంద్రమోహన్, శంషాద్ బేగం , షీబారాణి, మధు, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో గాంధీ సర్కిల్ దగ్గర జీవో ప్రతులను దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

రాజకీయం ఆసక్తికరం

- వైసిపి అభ్యర్థిగా డాక్టర్ ధార సుధీర్ - టిడిపిలో తేలని అభ్యర్థి
- సిట్టింగు ఎమ్మెల్యే వైసిపిలోనే కొనసాగుతారా..?

ప్రజాశక్తి-పాములపాడు/నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటించడంలో అధికార పార్టీ ముందుంది. టిడిపి కూడా ఒక అభ్యర్థి పేరుతో ప్రచారం చేస్తున్నా అధికారికంగా ప్రకటించ లేదు. ఈసారి కాంగ్రెస్ కూడా పోటీ చేస్తుందనే చర్చ నడుస్తుంది. నిరంతరం ప్రజల పక్షాన ఉండే వామపక్ష పార్టీల ప్రభావం కూడా ఈ ఎన్నికల్లో ఉండవచ్చుని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో నందికొట్కూరు నియోజకవర్గం 2009లో డీలిమిటేషన్‌లో ఎస్‌సిలకు రిజర్వు అయింది. 2009లో కాంగ్రెస్ పార్టీ నుండి లబ్బి వెంకటస్వామి పోటీ చేయడంతో టిడిపి నుండి బిచ్చన్న పోటీ చేశారు. బిచ్చన్నపై లబ్బి వెంకటస్వామి గెలుపొందారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో లబ్బి వెంకటస్వామి టిడిపి నుండి పోటీ చేశారు. వైసిపి నుంచి ఐజయ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చింది. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఐజయ్యను మార్చి ఆర్థర్‌కు సీటు ఇచ్చారు. టిడిపి బండి జయరాజుకు సీటు ఇచ్చింది. ఎమ్మెల్యేగా ఆర్థర్ గెలిచారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆర్థర్‌కు సీటు ఇవ్వకుండా డాక్టర్ దార సుధీర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి ప్రకటించింది. టిడిపి ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. అధికార, ప్రతిపక్షపార్టీలు ఎస్‌సి నియోజకవర్గంలో ప్రతిసారి అభ్యర్థులను మార్పు చేస్తున్నారు. ఇది వరకు జరిగిన ఎన్నికల్లో ఒకసారి కాంగ్రెస్‌కు, రెండు సార్లు వైసిపికి నందికొట్కూరు ప్రజలు పట్టం కట్టారు. 2014లో లబ్బి వెంకటస్వామి టిడిపి నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2024లో వైసిపి సీటు కోసం ప్రయత్నం చేశారు. ఆ పార్టీ ఊహించని రీతిలో కొత్త అభ్యర్థిని రంగంలోకి దింపింది. 2019లో ఐజయ్యకు వైసిపి సీటు దక్కకపోవడంతో టిడిపిలో చేరారు. టిడిపి అధికారంలోకి రాకపోవడంతో మళ్లీ వైసిపిలోకి వచ్చారు. ఐజయ్య కుమారుడు చంద్రమౌళి 2024 వైసిపి ఎమ్మెల్యే సీటు కోసం గట్టి ప్రయత్నాలు చేశారు. ఫలితం దక్కలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్థర్‌కు సీటు రాకపోవడంతో ఆయన వర్గంతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఆర్థర్ నిర్ణయాన్ని నేటికీ ప్రకటించలేదు. ఆయన పార్టీలోనే కొనసాగుతారా ? లేక కాంగ్రెస్‌లోకి వెళతారా..? లేక టిడిపిలోకి వెళ్తారా..? అన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఎమ్మెల్యే ఆర్థర్ కాంగ్రెస్ వైపు వెళితే టిడిపికి ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ ఆయన ఎటు వెళ్లకుండా వైసిపిలోనే కొనసాగితే ఆ పార్టీకే ప్లస్ అయ్యే అవకాశాలు ఉంటాయని అనుకుంటున్నారు. అంతేకాక తెలంగాణలో కస్టమ్స్ ఆఫీసర్‌గా పని చేస్తున్న వేల్పుల ఆనంద్ కుమార్ కూడా వైసిపి సీటు కోసం ప్రయత్నించి నందికొట్కూరు నియోజకవర్గంలో కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకూ సీటు రాలేదు. టిడిపిలో మాండ్ర శివానందరెడ్డి బలపరిచే అభ్యర్థి జయసూర్య, మరో అభ్యర్థి కాకరవాడ చిన్నవెంకటస్వామి, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండి జయరాజు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. జయసూర్య ఇప్పటికే టిడిపి తరుపున ప్రచారం చేస్తున్నారు. టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్నారు. ఇక్కడ జనసేన ప్రభావం పెద్దగా లేదు. కానీ టిడిపి, జనసేన, బిజెపి పొత్తు కుదిరితే ముస్లిం, క్రిస్టియన్లు టిడిపికి ఓటు వేస్తారా లేదా అనే చర్చ జరుగుతోంది. అయితే ఈసారి టిడిపిని ఎలాగైనా గెలిపించుకుంటామనే ధీమాతో మాండ్ర శివానందరెడ్డి ఉన్నారు. నందికొట్కూరు నియోజవర్గంలో వామపక్షాలు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో వామపక్షాల ప్రభావం కూడా ఉంటుందను కున్నారు. నందికొట్కూరులో మాల మాదిగ సామాజిక తరగతికి చెందిన నాయకులు, ఓటర్లు అధికంగా ఉన్నారు. వైసిపి మాల సామాజిక తరగతికి టికెట్ కేటాయించింది. టిడిపి కూడా అదే సామాజిక తరగతికి ఇస్తే గట్టి పోటీ ఉండవచ్చని అనుకుంటున్నారు. వైసిపి అభ్యర్థి నాన్‌లోకల్ అనే ప్రచారం జరుగుతుంది. స్థానికులకు టిడిపి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి నందికొట్కూరు ప్రజలు 2024 ఎన్నికలలో ఏ పార్టీకి పట్టం కడతారో వేచి చూడాల్సిందే. మరోపక్క కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో ప్రభావం చూపుతుందను కుంటున్నారు. వైఎస్.షర్మిల పిసిసి పార్టీ పగ్గాలు చేపట్టాక దాదాపుగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే అవకాశం ఉంది. నందికొట్కూరు నియోజక వర్గంలో టిడిపి, వైసిపిలలో సీటు కోసం ప్రయత్నాలు చేసి విఫలమైన వారు కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చునుకుంటున్నారు. బలమైన నాయకులు ఆర్థర్, లేదా లబ్బివెంకటస్వామి కాంగ్రెస్‌లోకి వస్తే భారీగా అధికార ప్రతిపక్ష పార్టీలకు నష్టం కలిగే అవకాశాలున్నాయని చర్చ నడుస్తోంది. అభ్యర్థులను బట్టి పరిస్థితులు మారవచ్చు.

రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి

మృతి చెందిన చిరుత పులి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ మండల పరిధిలోని నల్లమల అడవిలో కర్నూలు-గుంటూరు రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చిరుతపులి మృతి చెందింది. చిరుతపులి మృతి చెంది ఉండడాన్ని గమనించిన బైర్లూటీ చెంచు గూడెం గిరిజనులు సోమవారం అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చిరుతపులి వయస్సు సంవత్సరంలోపు ఉండ వచ్చుని, వాహనం ఢీకొట్టడం వల్లనే చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. బైర్లూటి గూడెం సమీపంలో కర్నూలు-గుంటూరు రహదారిపై స్పీడ్ బ్రేకులు వేయాలని విన్నవించినప్పటికీ వేయక పోవడంతోనే జంతువులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా బైర్లూటి గూడెం సమీపంలో రోడ్డుపై స్పీడ్ బ్రేకులు వేయించాలని గూడెం ప్రజలు, అటవీశాఖ అధికారులు కోరుతున్నారు.

స్పందన సమస్యలకు సత్వర పరిష్కారం

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఒ ఎ.పద్మజ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా గడువులోపే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న హౌసింగ్, విద్య, వైద్యం, వ్యవసాయం, లేబర్ మొబలైజేషన్, డిఆర్డిఏ ద్వారా లబ్ధిదారుల సంక్షేమ పథకాలు తదితర అంశాల్లో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీతకాల పరిమితిలోగా సాధించాలన్నారు. రానున్న ఎన్నికల నిర్వహణకు అధికారులకు అప్పగించిన పనులను ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో మొత్తం 164 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు..

– 'నాకు కానాల గ్రామంలో సర్వే నంబర్ 267-2లో 2.97 ఎకరాలు, నా కుమారుడికి సర్వే నంబర్ 267/2లో 1.75, 268/2లో 0.23 సెంట్లు పొలం ఉంది. వీటికి సంబంధించి అడంగల్ ఆన్‌లైన్‌లో చూపిస్తుంది కానీ 1బి ఆన్‌లైన్‌లో రావడం లేదు. 1బి ఆన్‌లైన్ చేయించగలరు' అని నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామ వాసి మాధవ రెడ్డి అర్జీ అందజేశాడు.

– ' నా రేషన్ కార్డు అవుకు మండలం మంగంపల్లే గ్రామం అడ్రస్‌లో ఉంది.ఆ అడ్రస్‌ను జూలేపల్లి గ్రామానికి మార్చగలరు' అంటూ గోస్పాడు మండలం జూలెపల్లి గ్రామ మహిళ నీలావతి దరఖాస్తు సమర్పించింది.

– ' నేను డిగ్రీ వరకు చవుకున్నా. చదువుకునే సమయంలో కుష్ఠు వ్యాధికి గురై ఇప్పటివరకు బాధ పడుతున్నా. నాకు ఎలాంటి జీవనాధారం లేదు. నాకు ప్రభుత్వ కార్యాలయంలో ఏదైనా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలి' అని కోవెలకుంట్ల మండలానికి చెందిన మంజుల అర్జీ అందజేశారు.

స్పందనలో వికలాంగురాలి వద్దకు వచ్చి సమస్య వింటున్న జిల్లా కలెక్టర్

ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన శాలివాహన మహిళ పుల్లమ్మకు కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. పుల్లమ్మ కుటుంబంలో ముగ్గురు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న విషయం తెలుసుకొన్న కుమ్మర శాలి వాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకులు సంఘం ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, నాయకులు బాబాయ్య, శివరాం, నాగరాజు, రవి, తిమ్మరాజు, తిమ్మయ్య, చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డకు చేరిన ఉత్సవ పల్లకి

- అహెూబిలేశునికి ప్రముఖుల పూజలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహెూబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట వేడుకల్లో భాగంగా పల్లకిలో కొలువైన ఉత్సవ మూర్తులు సోమవారం సర్వాయిపల్లె గ్రామం నుంచి ఆళ్లగడ్డ చేరుకున్నారు. మొదటగా ఎంవి నగర్‌లో ఉన్న మండల పరిషత్ కార్యాలయ తెలుపు వద్ద అధికారుల పూజలు అందుకున్నారు. తర్వాత ఆళ్లగడ్డ అగ్నిమాపక దళం అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం డిఎస్పి కార్యాలయం వద్దకు ఉత్సవ పల్లకి చేరుకోగానే రూరల్ సీఐ హనుమంత నాయక్, ఎస్ఐ నరసింహులుతోపాటు సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు కొద్దిసేపు ఉత్సవ పల్లకినీ మోసారు. అనంతరం ఉత్సవ పల్లకి చింతకుంట గ్రామానికి బయలుదేరుతూ మార్గంలో ఎస్జిఆర్ దాల్ మిల్ వద్ద పల్లకికి ఆళ్ళగడ్డ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాయబ్ రసూల్ సతీసమేతంగా పూజలు నిర్వహించారు.

ఉత్సవ పల్లకిని మోస్తున్న సిఐలు, ఎస్ఐలు

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ ఉత్తర్వులు 535లోని మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్‌కు సంబంధించి జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 328 దరఖాస్తులు వచ్చాయన్నారు. సంబంధిత జాబితాను తహశీల్దార్‌లకు పంపించి పరిశీలన చేస్తామన్నారు. అనంతరం అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందు కోసం అవసరమైన ప్రభుత్వ, అసైన్మెంట్, పట్టా భూములను గుర్తించి గురువారంలోగా నివేదిక ఇవ్వాలని సంబంధిత ఆర్డిఓలను ఆదేశించారు. జిల్లా స్థాయి మీడియా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వరుసగా ఐదేళ్లు అక్రిడిటేషన్ ఉండి ఏదైనా కారణం చేత ఈ ఏడాది అక్రిడిటేషన్ రాకపోతే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎ.పద్మజ, ఐ అండ్ పిఆర్ డిపిఆర్‌ఒ మల్లికార్జునయ్య, డోన్ ఆర్‌డిఒ మహేశ్వర రెడ్డి, నంద్యాల, ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయాల అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, కలెక్టరేట్ బి.సెక్షన్ సూపరింటెండెంట్ జ్యోతి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రవాణా రంగాన్ని కాపాడుకుందాం : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ, దోపిడీ విధానాల నుండి రవాణా రంగాన్ని పోరాటాల ద్వారా కాపాడుకుందామని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ వాహన యజమానులను, డ్రైవర్లను కోరారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నంద్యాల పట్టణంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ, దోపిడీ విధానాల వల్ల రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. రవాణా రంగాన్ని కాపాడుకోవడానికి ఈ నెల 16న జరుగుతున్న ఒక్క రోజు దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్క రవాణా రంగ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నరసింహులు నాయక్, చంటి, గోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు లక్ష్మణ్

తపాలా శాఖలో బాలికలకు ఆకర్షణీయ పథకాలు

- సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి సత్యనారాయణ

ప్రజాశక్తి - మహానంది : తపాల శాఖ ద్వారా ఆడపిల్లలకు ఆకర్షణీయమైన పథకాలను అమలు చేస్తున్నట్లు నంద్యాల సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి పికె.సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని గోపవరం గ్రామంలో ప్రజలకు తపాలా శాఖ అందించే వివిధ పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోస్ట్ ఆఫీస్ వారు అందించే వడ్డీ పొదుపు ఆవశ్యకత వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో గాజులపల్లె సబ్ పోస్ట్ మాస్టర్ రాజేశ్వరి, ఎంఇ నరసింహ, బిపిఎంలు వెంకటేశ్వర్లు, శర్మ, నరేంద్ర, సిమ్రాన్, జయ ప్రతాప్ రెడ్డి, ప్రదీప్, శ్రీనివాసరెడ్డి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ అధికారులు

శ్రీ కృష్ణదేవరాయల పాలనలో

రాయలసీమ రతనాల సీమ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

శ్రీకృష్ణదేవరాయల పాలనలో రాయలసీమ రతనాల సీమగా వెలుగొందిదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మండల శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణదేవరాయల విగ్రహన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో శ్రీ కృష్ణదేవరాయల రాతి విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బలిజ సంఘీయులను కోరారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయల బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు సూర రామ సుబ్బయ్య, అధ్యక్షుడు యనకండ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రామకృష్ణాపురం రవి, గోవిందిన్నె వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాసులు, ఉప కార్యదర్శి కూరకుల సుబ్బారెడ్డి, కోశాధికారి నీలి రమేష్, సంఘం నాయకులు సూర కిషోర్ కుమార్, సాదుకొట్టం శ్రీను, పెద్దయ్య, పడగలయ్య, చెర్వుపల్లె సూర్యనారాయణ రెడ్డి,ఎయిర్టెల్ మనోహర్, నీలి ప్రసాద్, చిన్న పుల్లయ్య, నరహరి, రాళ్ల కొత్తూరు రామకృష్ణ, గాలి మధు, సుధాకర్, మెకానిక్ నాగరాజు, కంపిలి నారాయణ, కోవెలకుంట్ల బలిజ సంఘం అధ్యక్షుడు తిరుపాలయ్య, పరాంధముడు, గోకులదిన్నే కిట్టు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకష్ణదేవరాయల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మృతి చెందిన హర్షవర్ధన్ (26)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలో రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు.. జమ్మలమడుగు సర్కిల్ సమీపంలో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిలో డీజిల్ బంకు, పాలిష్ ఫ్యాక్టరీ సమీపంలో రెండు మోటార్ సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కలవటాల గ్రామానికి చెందిన గూడూరు బాలదాసు జయమ్మ గారి రెండవ కుమారుడు గూడూరు హర్షవర్ధన్ (26) అక్కడికక్కడే మృతి చెందాడు. కొలిమిగుండ్లకి చెందిన సుబ్బరాయుడు (52)కి తీవ్ర గాయాలయ్యాయి. తాడిపత్రి ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె : టిడిపి బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోవెలకుంట్లలోని టిడిపి కార్యాలయంలో పట్టణ బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్‌లకు బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను, దౌర్జన్యాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి కోవెలకుంట్ల మండల కన్వీనర్ అమడాల మద్దిలేటి, నాయకులు పేరా శ్రీధర్ రెడ్డి, దేవరకొండ రాజ శేఖర్, కర్రిమద్దిల మురళి, నాగేంద్ర, నాయకులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

నృత్యం చేస్తున్న చిన్నారులు

గో సంరక్షణ పథకానికి విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

దేవస్థానం గోవుల కోసం ఏర్పాటు చేసిన గో సంరక్షణ పథకానికి రూ. 1,00,111లను బాపట్లకు చెందిన గొల్లపూడి శ్రీనివాసరావు విరాళాన్ని సోమవారం అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్‌కు ఇచ్చారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులను అలరించేందుకు తాడిపత్రికి చెందిన వందన అకాడమీ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

15న జిల్లా సీనియర్ ఖోఖో జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పగిడ్యాల

ఈనెల 15 నుంచి జిల్లా సీనియర్ ఖోఖో జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు టి శంకర్, ప్రభాకర్, ట్రెజరి ఖలీల్ అహ్మద్ తెలిపారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడారు. ఈనెల 15వ తేదీ నుంచి పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలను నిర్వహించి ఉమ్మడి కర్నూలు జిల్లా ఖోఖో జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మహిళల జట్టు, పురుషుల జట్టు ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఖోఖో జట్టుకు ఎంపిక కోసం ఉత్సాహవంతులైన క్రీడాకారులు, క్రీడాకారిణిలు పాల్గొనాలని వారు కోరారు. ఎంపికైన జట్టుకు పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ ముగిసిన అనంతరం తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. శిక్షణ సమయంలో క్రీడాకారులకు పుల్యాల నాగిరెడ్డి, క్రీడా శ్రీ తోకల పితాంబ రెడ్డి ఆధ్వర్యంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీల ఎంపిక ఖోఖో అసోసియేషన్ వారు పాల్గొనాలని పేర్కొన్నారు.

నాటు సారా స్వాధీనం - వ్యక్తులు అరెస్ట్

ప్రజాశక్తి - బేతంచర్ల

సారాను సీజ్ చేసిన పోలీసులు

నాటు సారా తరలిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సోమవారం నాడు బేతంచర్ల మండలం పోలీస్ సిబ్బంది సీఐ ప్రియతం రెడ్డి, ఎస్సై శివ శంకర్ నాయక్‌ల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు మండలంలోని గోరుమానుకొండ మెట్ట వద్ద నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గోరుమానుకొండ గ్రామానికి చెందిన చాకలి సాలన్న, ఓర్వకల్లు మండలం గుమ్మితం తండాకు చెందిన సురేష్ నాయక్‌లు ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై 50 లీటర్ల నాటు సారా తీసుకొని వస్తుండగా వారిని తనిఖీ చేసి అదుపులోకి తీసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ , ఎస్సై వెల్లడించారు.

పాతబుగ్గ శివాలయంలో అన్నదానం

ప్రజాశక్తి-డోన్

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న పాతబుగ్గ శివాలయం సభ్యులు

డోన్ పట్టణంలోని పాత బుగ్గ శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పాతబుగ్గ దేవస్థానం ఆలయ ధర్మకర్త బైసానిరాజు తెలిపారు. మాఘ మాసం మొదటి సోమవారం సందర్భంగా శివాలయంలో ఆలయ పూజారులు ప్రకాశంశర్మ, అనిల్,రాజేష్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బైసానిరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రతి సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఆలయ ధర్మకర్త బైసానిరాజు,బైసాని సవిత దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఎవరైనా సహాయం అంది ఇవ్వాలనుకుంటే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతబుగ్గ దేవస్థాన అన్నదాన కార్యక్రమ సేవా సమితి సభ్యులు సందీప్,వంటలవిజయ్,శీను,బాబా కుల్లాయప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టివీడులో నీటి ఎద్దడి

- నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని శెట్టి వీడు గ్రామంలోని బోర్లలో భూగర్భ జలం అడుగం టడంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. కాలనీలో కుళాయిల ద్వారా నీరు రాకపోవడంతో బోర్ల వద్ద గంటల తరబడి నిలబడి నీరు పట్టుకొనే పరిస్థితి నెలకొంది.అధికారులు స్పందించి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బోర్ల వద్ద నీటి కోసం వేచి ఉన్న ప్రజలు

16న గ్రామీణ బంద్

జయప్రదం చేయండి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూరు

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్

కేంద్రలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16వ తేది దేశావ్యాప్త నిరసనోద్యమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయకార్మికులు, ప్రజలు,పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నంలు అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు ప్రజాసంఘాల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 2020-21వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, నరేంద్రమోడీ మద్దతు ధరల చట్టాన్ని తీసుకువస్తామని, విద్యుత్ సవరణ బిల్లు రైతుసంఘాలతో చర్చించిన తరువాత పార్లమెంటులో ప్రవేశ పెడతామని ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కార్మికుల హక్కులను కాలరాస్తూ తెచ్చిన 4 లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. దేశావ్యాపిత నిరసనోద్యమానికి సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాల ఐక్యవేదిక, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు ఇచ్చాయని తెలిపారు. ఉపాధి హామి చట్టాన్ని బలోపేతం చేయాలని, కనీస వేతనం రూ.600 ఇస్తూ, 200 రోజులు పని కల్పించాలన్నారు. పట్టణ పేదలకు అమలు చేయాలని, రైతులు, కౌలు రైతుల రుణాలు మాఫీ చేయాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులలో లక్ష కోట్లు ఖర్చు చేయకుండా ఖాజానాకు తిరిగి జమ చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు రామ్ నాయక్, రజాక్, రణధీర్, వెంకటేశ్వరరావు, స్వాములు, వీరన్న, మాబాషా, సి. వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, సురేంద్ర, రమణ, యేసేపు, బాలయేసు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
- అందరికీ అందుబాటులో ఉండి నందికొట్కూరు అభివృద్ధి చేస్తా : వైసిపి అభ్యర్థి ధార సుధీర్

మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

గడిచిన ఐదు సంవత్సరాల్లో కార్యకర్తలు ఎన్ని కష్టాలు వచ్చినా జెండాను వదలకుండా పనిచేశారని మళ్లీ జగనన్న కోసం కార్యకర్తలు సైనికులా పనిచేసే ముఖ్యమంత్రి చేసుకుంటే వచ్చేవి మంచి రోజులని రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. సోమవారం బానకచర్ల గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల వెంకటనారాయణ రెడ్డి, సర్పంచి ఆవుల జయసుధల స్వగృహము నందు ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ పాములపాడు మండల వైసిపి కార్యకర్తలకు మండల వైసీపీ అధ్యక్షులు జి రామలింగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో కార్యకర్తలు ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేయడంలో వెన్ను తిరగలేదన్నారు. మళ్లీ జగనన్నను గెలిపించేందుకు సైనికులు లాగా పని చేయాలన్నారు. ధార సుధీర్ మాట్లాడుతూ సిద్ధార్థ రెడ్డి సహకారంతో ఇక్కడ ఉన్న ప్రతి నాయకులు, కార్యకర్తల సహకారంతో మీ అందరికీ అందుబాటులో ఉండి మీ సమస్యల పరిష్కారానికి పని చేస్తూ నందికొట్కూరును ఓ నూతన నందికొట్కూరుగా తయారు చేస్తానన్నారు. మీరందరి సహకారంతో ముందుకు సాగుతానని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు మీ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం కన్నా ముందర ఎర్ర గూడూరు గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ధార సుధీర్‌లు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి, మండల సచివాలయల ఇన్చార్జి టి నాగరాజు, మద్దూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు విజయసింహారెడ్డి, ఎల్వి రమణారెడ్డి, బాలేశ్వర్ రెడ్డి, బంగారు బాష, వెంకటేశ్వర్ రెడ్డి, కోట్ల నాగేశ్వర్ రెడ్డి, జబ్బారు, బాలు నాయక్, రుద్రవరం సర్పంచ్ రామస్వామి,తుమ్మలూరు, సర్పంచ్ వరప్రసాద్, ఉపసర్పంచ్ నరసింహులు, సమ్మద్, రాజశేఖర్ ప్రభాకర్, అంబయ్య, పుల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కారమే ధ్యేయం : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. గతంలో పట్టణం లోని 28 వ వార్డు నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కోసం వార్డులో వెళ్లినప్పుడు వార్డులో ఉన్న ప్రజలకు నీటి సమస్యలు ఉన్నాయని పైప్‌లైన్ లేదని ప్రజలు అడిగారని వారికి ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుని 5 లక్షల రూపాయలతో సోమవారం పైప్‌లైన్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం వార్డు ప్రజలు చైర్మన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చైర్మన్ పరిశీలించారు. ప్రతి వార్డుకు సిసి రోడ్లు,సిసి డ్రైన్స్,సీసీ కల్వర్ట్స్,పైప్ లైన్స్ ఏర్పాటు చేసి ఎలక్షన్‌లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి,మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌కి ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొలనుభారతి రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

రహదారిని పరిశీలిస్తున్న డి ఈ

కొలనుభారతి వచ్చే భక్తులకు అనువుగా రహదారి మరమ్మతులు చేపట్టాలని పంచాయతీరాజ్ డి ఈ ధని బాబు తెలిపారు. సోమవారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో ఉన్న కొలనుభారతి రహదారి మరమ్మతుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని సుధూర ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా వచ్చే భక్తులకు రహదారి సమస్యలు పనులు చేయాలి అన్నారు. శివపురం చెంచుగూడెం నుంచి కొలను భారతి క్షేత్రం వరకు రహదారి వెంట గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టాలి అన్నారు. ఈయన వెంట ఏ ఈ రామచంద్రయ్య సర్పంచు చంద్రశేఖర్ యాదవ్ ఉన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - బేతంచెర్ల

వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారు కానీ, కరువు సహాయక చర్యలు ప్రభుత్వం చేపట్టలేదని అందుకు రాష్ట్ర ప్రభుత్వం మండలానికి కరువు సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి పద్మావతి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బేతంచర్ల మండలంలో ఉన్న రైతు పొలాలన్నీ వర్ష ప్రభావం పై ఆధారపడిన మెట్ట భూములు, ఈ సంవత్సరము వర్షాలు పడక పంటలు పండక రైతులు పూర్తిగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ భూములను కౌలుకు తీసుకున్న రైతులకు ఈ సంవత్సరం కౌ లును రద్దు చేయాలని, బేతంచెర్ల నగర పంచాయతీలోని ఉపాధి కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాగు, సాగునీరు అందించాలని అన్నారు. అనంతరం తమ న్యాయమైన డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ జీవన్ చంద్రశేఖర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు తిమ్మారెడ్డి, రుద్రవరం రాముడు, శివారెడ్డి, శేఖర్ రామకృష్ణ, సర్వోత్తమ రెడ్డి శ్రీనివాసులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

స్వచ్ఛ భారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు, వ్యకాసం వినతి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు మంజూరు తదితర సమస్యలు పరిష్కరించాలని జూపాడు బంగ్లా మండలం ఎంపీడీవో మంజుల వాణికి సిఐటియు, వ్యాకాస ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్మికులు సోమవారం వినత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ, శ్రీనివాసులు సిఐటియు మండల నాయకులు నరసింహ మాట్లాడారు. తక్కువ వేతనముతో ఎక్కువ పని చేస్తూ సేవలు అందిస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వేతనాలు చెల్లించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, గ్లౌజులు తదితర పనిముట్లు సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండలంలోని స్వచ్ఛభారత్ కార్మికులను సమీకరించి ఎంపీడీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాటిపాడు గ్రామానికి చెందిన స్వచ్ఛభారత్ కార్మికులు సురేష్, నాగేశ్వరరావు, రంగడు, రైతు సంఘం నాయకులు పెద్ద ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రాకార నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - పాణ్యం

ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బారాయుడు స్వామి మహా ప్రాకార నిర్మాణానికి నంద్యాల సాయిబాబా నగర్ కు చెందిన జమ్మన్న, రంగమ్మ దంపతులు రెండు లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు. వారికి దేవస్థాన అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతలు విరివిగా విరాళాలు ఇచ్చి మహప్రాకారం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నందు సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్యాపిలి మండలంలో జోరుగా మట్కా



మట్కా చాట్

ప్రజాశక్తి - ప్యాపిలి

బస్టాండ్ ఆవరణలో మట్కారాస్తున్న ఏజెంట్

ప్యాపిలి మండలంలో మట్కా జోరుగా సాగుతోమంది. ప్యాపిలి మండల కేంద్రంతో పాటు మండలంలోని హుసేనాపురం గ్రామంలోనూ మట్కా యథేచ్ఛగా కొనసాగుతుంది. బస్టాండ్, మార్కెట్ పరిసర ప్రాంతాల్లో మట్కా ఏజెంట్లు లక్షల్లో దందా కొనసాగిస్తున్నారు. గతంలో రహస్యంగా కాగితంపై, చిట్టీలపై నెంబర్లతో మట్కా సాగేది. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో గుట్టుచప్పుడు కాకుండా ఆన్‌లైన్‌లో ఫోన్ల ద్వారా జోరుగా మట్కా దందా కొనసాగుతోంది. మట్కాను పూర్తిగా నిరోధించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అది ఎక్కడా కూడా అమలు కావడం లేదు. ఈ ఆటకు సామాన్య కుటుంబాలు రోడ్డున పడుతున్నా పోలీసులు నిఘా పెట్టడం లేదు. వీటి నియంత్రణలో పోలీసుశాఖ విఫలమవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రూ.10లకు రూ. 80 వస్తాయనే ఆశతో ఎక్కువగా సామాన్య ప్రజలు మట్కా ఆటకు ఆకర్షితులవుతున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటూ ఏజెంట్‌లు గుట్టు చప్పుడు కాకుండా అడ్డాలను ఏర్పాటు చేసుకొని మట్కా కొనసాగిస్తున్నారు. మొదట మట్కా చీటీల ద్వారా నెంబర్లు కేటాయించి డబ్బులు వసూలు చేసి ఏజెంట్ వెళ్లిపోయిన తర్వాత ఎవరి డబ్బులు వచ్చాయనే విషయాన్ని ఫోన్ ద్వారా సమాచారం ఇస్తుంటారు. ఎవరు గెలుచుకున్నారో వారి డబ్బులు ఇచ్చేస్తూ మిగతా డబ్బులు వారి దగ్గరే పెట్టుకుని సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు దాడి చేసి సామాన్య ప్రజలు మట్కా బారిన పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

ఆంజనేయులు (ఫైల్ ఫోటో)

చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలో ఆంజనేయులు(41) అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడని ఎస్సై రమణయ్య తెలియజేశారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన ఆంజనేయులుకు చాగలమర్రికి చెందిన ఆదిలక్ష్మికి 2007వ సంవత్సరంలో వివాహమైంది. వీరిద్దరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. వివాహం అనంతరం చాగలమర్రిలోనే హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. మృతుడికి మద్యం సేవించే అలవాటుందని, గత రాత్రి ఇంటికి రాలేదని తెలిపారు. ఉదయం ఇంటికి సమీపంలో మిల్లులో విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబీకులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడి తల్లి పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడి ఒంటిపై గాయాలు ఉండడం, రక్తం కారడాన్ని గమనించిన మృతుడి తల్లి పలు అనుమానాలు వ్యక్తం చేస్తుంది. పోస్టుమార్టం అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని ఎస్సై రమణయ్య తెలియజేశారు.

వాహనాల తనిఖీ

- 8 కేసులు నమోదు
- భారీగా జరిమానా

ప్రజాశక్తి - బేతంచెర్ల

తనిఖీలు నిర్వహిస్తున్న మోటార్ వాహనాల తనిఖీ అధికారి

బేతంచర్ల పట్టణ కేంద్రంలో సోమవారం నాడు ఆర్టీవో టీ క్రాంతి కుమార్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్డు టాక్స్, ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు. అధిక లోడ్తో వెళ్తున్న ఇసుక లారీకి రూ.46,400 జరిమానా, మద్యం సేవించి సిమెంట్ బాల్గర్ వాహనాన్ని నడుపుతున్న తమిళనాడుకు చెందిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి బేతంచెర్ల పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు. మొత్తం 8 వాహనాలకు రూ.96,740 జరిమానా విధించారు.

14న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పగిడ్యాల

ఈనెల 14వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కవి రాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఈనెల 14 నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఆయా శాఖ అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీ టీసీలు, సర్పంచులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

టిడిపితోనే అభివృద్ధి

- భూమా అఖిల ప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి తోనే అభివృద్ధి .. సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామంలో సోమవారం 40 కుటుంబాల వారు తెదేపాలో చేరారు. మనోహర్, బ్రహ్మానందరెడ్డి, రవి,.మోహన్ రెడ్డి, వారి అనుచరులతో కలిపి సుమారు 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారిని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలూకా యువ నాయకులు భార్గవ్ రామ్, జగత్ విఖ్యాత్ రెడ్డి లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ తమను నమ్మి పార్టీలో చేరిన వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, తిరిగి రేపు అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారెంటీ కింద ఇచ్చే పథకాలు నచ్చి తెదేపాలోకి పలువురు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతకుంట రామశేఖర్ రెడ్డి, నేట్ల బాల పుల్లారెడ్డి, పాంపల్లె మద్దిలేటి, మాజీ కౌన్సిలర్ నరసింహులు, బండారు శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వెలుగోడు

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు పట్టణంలోని చెంచు కాలనీ షాదీఖానాలో కార్పెంటర్ బాషా కుమారుడు – అమానుల్లా వలిమా (డిన్నర్)కు మాజీ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం వేడుకలకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో పాటు టిడిపి నాయకులు అన్నారపు శేషి రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, ఇంతియాజ్, హిదాయత్ అలి ఖాన్, అమీర్ హంజా, ముజీబ్, సయ్యద్ బాషా, శీను, అబ్దులాపురం బాషా పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో మహిళలకు మోసం

- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పొదుపు మహిళలకు చెక్కును అందజేస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, సుధీర్ ధార

గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసం చేశారని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆరోపించారు. నందికొట్కూరు పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం వైఎస్ఆర్ 4వ విడత ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సుధీర్ ధార పాల్గొ న్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పొదుపు సహాయ సంఘాలకు 695 గ్రూపులకు రూ 5.15 కోట్ల మెగా చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మాయ మాటలతో ప్రజలలోకి వస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కూటమికి బుద్ధి చెప్పాలిని అన్నారు. వైసిపి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99% నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి గారిదేనని అన్నారు. చంద్రబాబుకు ప్రజలు ఎన్నికల ముందు గుర్తుకొస్తారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలు కరువు కాటకాలతో అల్లాడిపోయారని వారు ఆరోపి ంచారు. పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో సీఎం జగన్మో హన్ రెడ్డి మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ రెడ్డి, జడ్పిటిసి కరీమున్నిషా ,సొసైటీ చైర్మన్‌లు మద్దూరు సతీష్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, వైస్ ఎంపిపిలు పబ్బతీ రవి, కట్టా మంజుల, మార్కెట్ యార్ చైర్‌పర్సన్ షేక్ రాహత్ జబ్బార్, వైసిపి నాయకులు వెంకట్‌రెడ్డి, వైసిపి మండలకన్వీనర్ రవి యాదవ్, మండల జేసిఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ జంగం రేవతి, సర్పంచులు, ఎంపిటీసీలు ప్రజా ప్రతి నిధులు, అధికారులు, పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు రక్త పరీక్షలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని సబ్ జైలు నందు ఖైదీలకు డిఎపిసియు ఆధ్వర్యంలో సోమవారం రక్త పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా ప్రిజన్ పీరు మొబలైసర్ వై సుధాకర్ పిపిఎం వారి ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహి ంచి వ్యాధులను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ టి మల్లయ్య మాటా డుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్త పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు. దాదాపు 19 మంది ఖైదీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు హాండ్స్ ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. నంద్యాల

E. P. No. 234/2019 IN 12/ 2019

షేక్ మహమ్మద్ జాఫర్ ...... డి.హెచ్.ఆర్

వర్సెస్

షేక్ జాకీర్ వయసు.39. సం. తండ్రి. నబిరసూల్, ముస్లిమ్, వ్యాపారం, డోర్.నెం. 8-194, నడిగడ్డ, నంద్యాల టౌన్ మరియు నంద్యాల జిల్లా. ......జే.డి.ఆర్

జె.డి.ఆర్‌కు order 21 rule 66 c.p.c నోటీస్

పై E.P లో D.Hr, J.Dr అయిన నీ పైన అమలు అర్జి మొత్తం రాబట్టుకొనుటకు J.Dr తాలూకు ఆస్తి నంద్యాల నడిగడ్డలోగల 8-194 ఇల్లు వేలం కోరి E.P. దాఖలు చేసి ఉండి, పై అమలు అర్జీ నందు కోర్టు వారు ఎన్నిసార్లు అమలు ఆర్జి నోటీసులు పంపినను మీరు తీసుకోనందున జే.డి.ఆర్ అయినా మీ హాజరు కొరకై 21-3-2024వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. పై అమలు అర్జీ సంబంధించి, మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్నా యెడల 21-3-2024 వ తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై కోర్టు వారు మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 21-3-2024

అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు
డి.హెచ్.ఆర్ పరం, అడ్వకేట్
నంద్యాల జిల్లా.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

O.S. NO. 1131/2019

ఎస్. పద్మావతి బాయి .... వాది

వర్సెస్

పఠాన్ దౌలత్ ఖాన్ & ఇతరులు .... ప్రతివాది

D1) పఠాన్ దౌలత్ ఖాన్ తండ్రి. మహబూబ్ ఖాన్, C/o. ఆలీమా ట్రేడర్స్ హౌస్.నెం.2/428-185-3, బాలాజీ కాంప్లెక్స్,నంద్యాల టౌన్ మరియు జిల్లా .... ప్రతివాది

1వ ప్రతివాది కి దావా సమన్లు

పై దావా నందు వాది, ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి. దావా మొత్తం అసలు వడ్డీ రూపాయలు మొత్తం రాగోరి. ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 13-3-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరఫు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 13-3-2024

ఇట్లు
అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు
వాది పరం అడ్వకేట్స్
నంద్యాల.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

O.S. NO. 745/2019

చిత్తులూరి హేమలత .... వాది

వర్సెస్

J. నాగరాజు .... ప్రతివాది

D2) జక్కా శ్రీనివాసులు తండ్రి. సుబ్బారాయుడు ప్లాట్ నెం.506 (క్రిష్ణ) శిల్పా అపార్ట్ మెంట్, ఎస్.బి.ఐ కాలనీ, నంద్యాల టౌన్ మరియు జిల్లా .... ప్రతివాది

2వ ప్రతివాదికి దావా సమన్లు

పై దావా నందు వాది , ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి. దావా మొత్తం అసలు వడ్డీ రూపాయలు మొత్తం రాగోరి. ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 4-3-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరఫు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 4-3-2024

ఇట్లు
అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు
వాది పరం అడ్వకేట్స్
నంద్యాల.